# చెదిరిన రత్నాలు

గణేష్ చంద్ర



"ఎవరది? ఇంకా భోజనాలు కాలేదు. వెళ్ళిరా నాయనా" ఆయింటాయన చేసిన మర్యాదా తిరస్క్రియనందుకొవి. నుదుటచమటను గోటితోమీటుతూ తలెత్తి ఆకాశంవైపు చూసాడు. మబ్బు తునకైనా లేని ఆకాశంలో మిడిసిపడుతున్నాడు– మార్తాండుడు, కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుంటే విధిలేక తలవంచు

కున్నాడు.

ఆయింటి వేపచెట్టు కొమ్మ ఒకటి గోడమీదుగా బయటకు తొంగిచూస్తూ గజం వ్యాసార్థంతో ఒక అర్ధవృత్తాకారపు నీడని రోడ్డుమీద ఏర్పరచింది. ఇట్లాంటి చెట్లు తన లాంటి వాళ్ళకోసమే పుట్టాయి గాబోల్ను. నీడలో కూలబడి, అలసట తీర్చుకుంటూ ఆలోచనలో పడ్డాడు.

* * *

పది సంవత్సరాల క్రిందటి తన జీవిత విశేషాన్ని గుర్తించటానికి, మనస్సుని మధించి, మధించి వదిలాడు తలపగుల కొట్టుకున్నా, అస్పష్టమైన వూహాదొంతరలే మెదడులో మెదిలేవి. నిస్పృహగా నిట్టూర్చేవాడు.

'సింగన్న' అడుక్కుతినమన్నప్పుడు రోషంతో 'చావనన్నా చస్తాగాని, అటువంటి నీచపు పనులు చేయ' నంటూ భీష్మించాడు.

"అడుక్కు తినకపోతే మట్టి తట్టలు మొయ్యి-జేబులు కత్తిరించు - లేకపోతే మనకి ఉద్యోగాలు ఎవర్రా యిచ్చేది? నువ్వింకానా మోపిపడితే ఇక్కణ్ణించికదలి నా భారం తగ్గించు" అన్న సింగన్నమాటలతో అతన సహజీవనానికి నీళ్ళొదులు కోవలసి వచ్చింది.

ఒకప్పుడు తనునడిరోడ్డుమీదస్పృహ లేకుండా పడివుంటే సింగన్నతనయింటికి ఎత్తుకుని తీసుకు వెళ్ళాడట? అంతకు ముందు తన చరిత్ర ఏమిటో తనకే తెలియదు. సింగన్న కష్టజీవి, ఎంత కాలం తన భారం మొయ్యగలడు?

"నన్ను మర్చేవు రాచక్రీ! నీపుట్టుక తెలీకపోయినా, నిన్ను కొంతకాలం కళ్ళల్లో పెట్టుకు చూసుకున్నాను. నీ గురించి తాపత్రయ పడ్డాను. ఇప్పుడైనా విధిలేక వదులుకుంటున్నాను. నన్ను మాత్రం మర్చిపోవద్దు" అంటున్నప్పుడు సార్థక నామధేయుడయిన సింగన్నస్థూల కాయం కంపించటం, కనుకొలుకుల్లో నీళ్ళు నిలవటము. తను మరవలేదు,

"చక్రీ! బహుశా నువ్వేదో పెద్ద కుటుంబంలో పుట్టివుంటావు. 'అమ్మా, తమ్ముడూ' అంటూ కలవరించేవాడివి. జాగ్రత్తగా వెతుక్కో" అంటూ అయిదు రూపాయల నోటు చేతిలో పెట్టాడు 'సింగన్న'.

తరువాత తను ఎన్నివూళ్లు తిరిగాడు! తిరిగినకొద్దీ నిరాశ మాత్రం పెరుగుతున్నది. నిస్సత్తువతోపాటు. తనచరిత్ర విన్నవాళ్ళు యిచ్చిన సమాధానంతో ఉన్న ఆశాలేశం నశించింది. 'నీకుతోడు మరో పిచ్చివాణ్ణి వెతుక్కో. వాడు నీకు చెపుతాడు పదేళ్ళ క్రితం చరిత్ర — వాడుకి నువ్వు చెబుదువుగాని పదిజన్మల వృత్తాంతం. ఆ తరువాత గుండెలు విరిచేనవ్వు.

ఏవూళ్ళోనూ పట్టుమని పది రోజులు లేదు. ఈ వూరొచ్చి మాత్రం అప్పుడే రెండు నెలలు అయింది. చేయటానికి పని దొరకలేదు. నామర్దా వదలి ముష్టి ఎత్తటానికి పిడికెడు దొరకవు.

* * *

నిద్ర ముంచుకొచ్చింది. చేతిలో మూటని తలక్రిందకు నెట్టి కళ్ళు

మూశాడు. మరు నిముషంలో గాఢనిద్రకి లొంగిపోయాడు. ఎంతసేపు నిద్రపోయాడో తెలియదు. కడుపులో జఠరాగ్ని కీలలతోపాటు వొళ్ళంతా చురుకుచురుకున పొడుస్తోన్నట్లుంది, ప్రపంచాన్ని మరపించిన సుఖ నిద్రని వదల్లేక, దుమ్ములో దొర్లాడుతూ, విధిలేక కళ్ళు తెరచి, అటూ ఇటూ చూసి కటిక్కిన లేచి కూర్చున్నాడు. తను నడి ఎండలో పడుకొని వున్నాడు. తానాశ్రయించిన నీడ దూరంగా జరిగిపోయింది. "అబ్బ! పొద్దు నెత్తిమీది కొచ్చిందే! పన్నెండయింది గావాల్ను" కర్రా, మూట తీసికొని బయల్దేరాడు. నగర మధ్యాన ముష్టి వేటకు.

ఇన్ని సంవత్సరాలనుంచి తిరుగుతున్నా, సింగన్న చెప్పినట్టు తనగురించి కలవరిచే అమ్మా, తమ్ముడు ఇంతవరకు దొరకనే లేదు, కనిపించినా ఏమని చెప్పుకోవటం? డొక్కలు పీక్కుపోయాయి, కళ్ళల్లో కాంతి నశించిపోయి. బిరుసుబారి పేసుకుపోయిన జుట్టుతో చర్మంతొడిగిన ఈ అస్థిపంజరాన్ని 'మీ అబ్బాయి' అంటె వ్యంగ్యంగా నవ్వుతారు. 'డబ్బుకాశపడి వేశిన చర్మ వేషం' అంటూ చర్మం చిట్లగొట్టవచ్చు.

ఒకసారి "భరించలేని ఆకలి........ నీ బిడ్డననుకో తల్లీ" అన్నందుకుగాను, గేటువరకు ఈడ్చి రోడ్డుమీదకు విసిరారు. ఆగ్రహంతో నరాలు ఉబికి, వెయ్యి ఏనుగుల బలం విజృంభించింది. ఫలితంగా చేతిలో కర్ర కణుపువరకు విరిగింది క్రింది పెదవి చిట్లిపోయింది. కొంతసేపు ఆయింటివంకే చూస్తూ నిలబడి, కోపం చల్లారగా నీరసించిన శరీరాన్ని కదలించాడు.

"నీ బిడ్డ నన్నందుకే అంత గలభా చేస్తే............"

* * *

పందిళ్ళతో, తోరణాలతో, రంగు రంగుల రంగవల్లులతో పెళ్ళివారిల్లు గావాల్ను సందడిగా వుంది పెళ్ళివారి ఎంగిలి యిస్తళ్ళలో దొరికే మెతుకుల కోసం కాచుక్కూర్చున్న వాళ్ళతోబాటు ఆశగా నాలుకలు జాపి తొకలాడిస్తున్నై కుక్కలు.

'నాలుగు తిట్లుతిన్నా కొంత సంపాదించండి ఇక్కణ్ణించి కదలకూడదు. అనుకుంటూనే గేటు తెరచాడు.

"ఎవరయ్యా నువ్వు! ఏం కావాలి!" నవారు మంచంమీద కూర్చున్న ముసలామె ప్రశ్న.

"రెండురోజులనుంచి తిండిలేదమ్మా! ఓ ముద్ద పెట్టించండి తల్లీ పోతాను"

"ఏవరిపనుల్లో వాళ్ళుంటే, ఎవరు పెడతారు! వెళ్ళు. అయినా అందరూ దూరంగా వుంటే, నువ్వు మాత్రం రాజబంధువులాగా లోపలికొచ్చేస్తున్నావేంటి!"

"కడుపు కక్కూర్తి తల్లీ. ఇంత పెట్టారంటే మీ కడుపు చల్లగా మనువళ్ళతో మనవరాళ్ళతో కలకాలం ...." ఆవిడకు తప్పినట్టులేదు. 'శుభమా అంటూ మనుమడి పెళ్ళి చేసుకొంటూంటే, అంతా తన చేతిలోనే వున్నట్టు దీవిస్తాడేమిటి! పెట్టకపోతే శాపనార్థాలు' ఆమె కిటికీ

గుండాలో పలికి చూసి. రూపా! ఓ ప్లేటుతో కొంచెమన్నం, పచ్చడి పట్రావమ్మా ముష్టివాడికి పెడదాం" కేకవేసింది,

"ఓ తెస్తానమ్మా పచ్చడేం! అన్నీ తెస్తా" లోపల్నించి వచ్చిన సమాధానానికి ముసలామె మొహం ముడుచుకుంది.

"గిన్నె పట్టబ్బాయ్" ఎదురుగా భోజ్యాలతో భారవంతమైన పళ్ళాన్ని మొయ్యలేక, ఒక పక్కకి నడుస్తూ వచ్చిందో చిన్నపాప! .... బంగారుపాప జరీ ముద్దలా వున్న గౌను తొడిగింది. దోసగింజంత తిలకం పైకి చెరిగి పెద్దదైంది. మెళ్ళోరాళ్ళ లాకెట్ తళుక్కుమంటున్నది జడలో విరజాజి మాల సగంవూడగా భుజం మీద నుంచి ముందుకు వేసుకుంది 'ఈ చిట్టిపాపా! నాపసానిలా సమాధానమిచ్చింది. ఎత్తుకుని ముద్దులు కురిపించాలనిపించింది.

"గిన్నె పట్టబ్బాయి" అతని కళ్ళల్లోకి చూసిందిపాప

గిన్నె నిండిపోయింది లడ్లు పులిహోర, అన్నీకొత్తరకాలు, నవరత్నాల రాశిలా వుంది.

చాలా అబ్బాయ్!" అమాయకంగా అడిగింది.

"చాలా మంచిదానివి బుల్లెమ్మా. త్వరలోనే చక్కని బొమ్మ లాంటి మొగుడొచ్చి పెళ్ళిచేసుకుంటాడులే" ఆ మాటలకు ఒక అరచేత్తో ముఖం కప్పుకొని సిగ్గు ప్రకటించింది

"ఛీ! అసయ్యంగా నాకు పెళ్ళేమిటి! మొగవాళ్ళు చేసుకుంటారుగాని, ఆడవాళ్ళు చేసుకుంటారా ఎక్కడన్నా!" అతను నవ్వాడు.

"మీ అన్నయ్య పెళ్ళైనా జరుగుతున్నది!"

"అవును మా చిన్నన్నయ్యది. మా వాడిన్ని చేసుకున్నాడు." తన అభిప్రాయాన్ని ధృవపరిచింది.

లాకెటు నోట్లో పెట్టుకొని, మునిపళ్ళతో కొరుకుతున్నది పాప. ఏదో జ్ఞాపకంవచ్చినట్లు "మరే మా అన్నయ్య అచ్చం నీలాగే వేషంవేసుకెళ్తే. ఒక పుస్తకం బహుమానం యిచ్చారు మాష్టర్లు."

## జ్వర తీవ్రత

తల్లి: (ఫోన్‌లో) డాక్టర్‌గారూ! మా యింటికి అర్జంటుగా రండి. మా బాబుకు జ్వరం చాలా ఎక్కువగా వుందండి.

డాక్టర్: అర్ధరాత్రి ఒంటిగంటకు యిక్కడ కారులేదు. సైకిలు లేదు. రిక్షావాళ్ళూ లేరు. ఎలా రానమ్మా. బాబుకు ఒళ్ళు మరీ వేడిగా వుందా?

తల్లి: 112 డిగ్రీ లుందండి – ఇప్పుడే చూశాను.

డాక్టర్: అమ్మో! మీరు వెంటనే ఫైర్‌బ్రిగేడ్‌ను పిలిపించడం మంచిది. నా వల్ల కాదు.

"ఊహుం!" ముష్టివాడికేమీ యివ్వరు ముష్టివేషం వేస్తే బహుమతి!

"మీ పెద్దన్న య్యేంచేస్తూంటాడు. బుల్లెమ్మా!"

"మా పెద్దన్నయ్య లేడుగా – చచ్చిపోయాడు".

"అయ్యో! ఎందుకని పాపా!"

"నాకు తెలియదు. నేను పుట్టనప్పుడు పిచ్చెక్కి పారిపోయాట్ట. అందుకని మా వాళ్లు చచ్చిపోయాడంటున్నారు."

"చచ్చిపోయా డనుకుంటున్నారా! ఎక్కడా వెతకలేదా!" అర్థంకాని ఆవేదనతో ఆత్రంగా అడిగాడు.

"ఏమో! కనపళ్లేదట. మా నాన్న మోపెద్ద వేద కట్టించి అన్నయ్యపేరు పెడతాడట"

"రూపా! ఏమిటే, వాడితో కబుర్లు – ఇట్రావేం" ముసలామె గదమా యింపుతో చిన్నబుచ్చుకుందిపాప.

"సరే! నేవెళ్తున్నాలె బుల్లెమ్మా" గేటు మూసుకుంది.

'పిచ్చెక్కి పారిపోతే. చచ్చిపోయావని వదిలిపెట్టారట!.... హు!.... అది వాళ్ళ నిర్లక్ష్యంకాదు. వీడి సుకృతం. ఒకవేళ ఆపిచ్చివాడు తనేనేమో! – అదీ నిజమే. తనే కావచ్చు. కానీ వాళ్ళతో ఎలా చెప్పటం. నేను మీయింటి పెద్దబ్బాయినని చెప్పాలా? చెప్పగానే చేరదీసి ఆదరిస్తారా! నవ్వుతున్నాడు! ఇంతకూ తను దేనికోసం మళ్ళీ ఆయింటి వారబ్బాయి గావాలి? ఈ దరిద్రపు బ్రతుకును అంతంచేసి. కలవాడై పోవటానికా!' కాదని వాదిస్తోంది మనసు. 'వారే నీలాంటి దరిద్రుడైతే వెంటనే చేరువయ్యే వాడివంటోంది. నీకు కావాల్సింది భాగ్యంకాదు అయినవారు. ఆత్మీయుల వారి ఆదరణఅంటోంది. నిజమే! పాపని చూడగానే ఎతుకొని కబుర్లు చెప్పాలని, తన కష్టా లన్నీ చెప్పుకోవాలని ఆరాట పడ్డాడు. కాని జరీ గవునులో వున్న పాపని తనవైపు చూడ నిస్తారా! తను దురదృష్ట వంతుడు. అందుకనే తన వాళ్ళు ఇంతకలవాళ్ళయినారు. అభిమాన వంతుల్ని ఎంతదూరం చేస్తుందిరాబాబు. పాపిష్టిడబ్బు. ఇప్పుడు తనకు తల్లిలేదు. తండ్రి తమ్ముడు. ఇద్దరుచెల్లెళ్ళువున్నారు అయినా ఒకసారి పలకరిస్తే ఏమౌతుంది?

ఒక్కొక్క అడుగేవేస్తూ గేటుదగ్గిరి కొచ్చాడు. పారాణి కాళ్ళతో. బుగ్గన చుక్కతో, పెళ్ళిగుర్తులతో వెలుగుతున్న యువకుడు వసారా మెట్లమీద నిలబడి ఎవరికోసమో ఎదురుచూస్తున్నాడు. ముసలామె అదే మంచంమీద కూర్చొని వున్నది. ఇంతలో లోపల్నుంచి ఒక వయసు మళ్ళినాయన బయటి కొచ్చాడు. ఆయనగేటువయిపు చూస్తూనే పెద్దపెట్టున కేకలు మొదలు పెట్టాడు.

"ఒరే! లక్షుడూ! ఎక్కడతగలడ్డావురా? ఈ ముష్టివాళ్ళంతాలోపలికి వస్తున్నారు. సమయానికి ఎక్కడ చస్తావ్రా. ఒక్కడు పలకడు"

ఆయన పెడబొబ్బలకు లక్షుడు వరిగెత్తుకొచ్చి అతన్ని రెక్కపుచ్చుకొని బయటకీడ్చాడు.

"ఇవ్వండేగదరా! జోలెడుతీసుకెళ్ళావు. ఇంతలోనే కడుపులో సందువచ్చిందా!" అంటూ తటాలున గేలి వేసాడు. సాటి బిచ్చగాళ్ళంతా ఫెళ్ళున నవ్వారు. వెటకారంగా. ముక్కలుతోక లాడించినై. ఉషారుగా.

లేచి నిలబడి మూట సర్దుకున్నాడు. ఆయింటి వయిపు చూచి నిట్టూర్చాడు.

'తాను దైవోపహతుడు గత జీవితాన్ని కోరడం. పేకమేడలుకూర్చటమే. రూప -పిచ్చిపాప - గుప్పెళ్ళతో జోలి నింపింది. తనకు వాళ్ళతో మిగిలిన అనుబంధం ఈ గిన్నెలో భోజనంమాత్రమే. అదీ ఆచిటిపాప చేతులతో పెట్టిందిగనుక దృష్టి తిండి వైపు మళ్ళించాడు.

ఎన్నడూఎరగని రాజాకూరలు తాజా భోజనం వెంటనే తినేస్తే రాత్రికి? దీని కొకటే మార్గం ఆరుగంటలవరకుఓపిక పడితేసరి.

పెద్దపెద్ద మేడలు. డాబాలు. పెంకుటిళ్ళు. పూరెళ్ళు చెట్లక్రింద సంసారాలు చూసుకుంటూ వూరికిదూరంగా బ్రిడ్జి మీదగా. కాల్వదాటి ఓనిద్రగన్నేరుచెట్టు క్రింద మూటదించి. బోదెనానుకుని కూర్చున్నాడు ఈచెట్టు పగలల్లాఎండలో మాడి. రాత్రి తనకి తోడుగా నిద్రపోతూ వుంటుంది. తాత్కాలికంగా జరిగిన అవమానం మర్చిపోవాలి. అందుకే ధ్యాస తిండిమీదకు మళ్ళించాడు.

పాప ఎన్ని లడ్డూలు పెట్టిందో. మొత్తం ఎంత ఖరీదు గావచ్చోలెక్కలు కట్టాడు. నిముషనిముషానికి రంగులు మార్చే అస్తమయసూర్యబింబం. సాగుతున్న సాయంకాలపు నీడలు. గోరిల ముందర తారట్లాడే రాబందులు, చెదురుగా కనిపించే మానవాస్తికలు. మస్తిష్కంలోకి చొరలేకనేపోయినై.

మరొక గంటలో తినవచ్చు. ఈ గంటా ఆగలేమా? ... ఎందుకు .... ఆ మాత్రం నిగ్రహంలేని విగ్రహపుష్టి? ఏమైనా కాళ్ళూ చేతులు కడుక్కొని ఓలడ్డు ముక్కతుంచుకు తింటే మంచి కాలక్షేపమవుతుంది.

బ్రిడ్జిక్రింద చప్టామీదకివెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కొని దోసిలితో నీళ్ళు తీసుకున్నాడు. గుండెలు పగిలేగార్ధభ రాగంతీస్తూ బ్రిడ్జిమీద ధణధణ లాడిపోయిన ధూమశకటాన్నిచూసి నవ్వుకున్నాడు. కడుపులోకిపోయేదాకా చేతులో నీళ్ళుగూడా అనుమానమే. గబగబా నాలుగు దోసిళ్ళ నీళ్ళు త్రాగి పేగుల్ని 'మిషను'లో పిండుతున్నట్లు మెలితిరిగిపోయాడు 'ఏంటో పాడుబతుకు' కొంతసేపు అక్కడే కూలబడి. ఇవతలకొచ్చాడు. ఎదురుగా చెట్టుక్రింద మూట లేదు గతుక్కుమన్నాడు.

"నోటికాడ అన్నం యాడికెళ్ళిందో అనుకుంటూంటావేంరా. అయినాఏకుకొక్కనక్కో నోటకర్చికెళ్తేఏంజేత్తావ్రా అబ్బీ! ఈడవదలిపోయావు?" చెట్టుచాటునుంచి మూట అందించాడు, రంగయ్య.

"ఏజేస్తాంలే అన్నా! అసలే దైవోపహతుణ్ణి. ఏజంతువన్నాతినేస్తుందనిమూట వెంట బెట్టుకెళ్తే నన్ను తినేసేదే

"ఎల్లేపద 'ధర్మయ్య' రేపటాల్నించి కూలీల్ని పనోకి తీసుకొంటుండాడు. ఇయాలే పేరివ్వాలంట"

"కానీ కడుపులో వేసుకొస్తా అన్నా. కడుపులో మండుతోంది."

"కూటిదేంట్రా! మళ్ళొచ్చి తినొచ్చు. ఆ ధరమయ్య" మాటంటే మాటే టయిముకెళ్ళి పేర్లెయ్యకపోతే రేపు కాళ్ళుపట్టినా ఇనుకోడు నేను వారంరోజులు మంచినీళ్ళతో వున్నాన్రా అబ్బీ! ఊ కానీ, ఈడనే .... దగ్గర"

"ఏడెక్కడ్రా సైతానల్లే తగిలాడు. అయినా తన మేలుకోసం వస్తే వాణ్ణంటవేంటిలే. ఇవాళ తప్పితే కొన్ని నెలల పనిపోతుంది. నాలుగు వైపులా చూసి, మూటని చెట్టుతొర్రలో దూర్చి, అడ్డంగా రాయి పెటాడు.

"ఓ అరగంటలో వస్తామా అన్నా"

చాలూ"

'రంగయన్న' చెయ్యిపట్టుకునడిచాడు.

అప్పుడే కూలీలంతా హాజరయ్యారు. ఓ పెద్ద పాడుభవనం దగ్గరకి ధర్మయ్య ఓ అరుగుమీద ఎత్తుగా కూర్చొని ఏదో చెబుతున్నాడు.

"........ రామచంద్రయ్యగారి పెద్ద అబ్బాయి "చక్రధరరావు" పిచ్చెక్కి తప్పిపోయిన తర్వాత. ఈ పాతమేడని పడగొట్టించి కొత్తది కట్టించాలనుకునే వారు. కానీ ఏవో ఇబ్బందులవల్ల వారి భార్య 'అనసూయమ్మగారు' బతికుండగా కానేలేదు. మొన్న కురిసిన వానలకి మేడ ఓపక్క కూలిపోవడంతో రామచంద్రయ్యగారు పట్టుబట్టి కట్టిస్తున్నారు. ఈ కొత్త మేడ వారి కొడుకు పేరుతో. అంటే 'చక్రభవన్' అనే పేరుతో కట్టిస్తారంట. లక్షరూపాయల పైనవుతుంది. ఈ మేడ ఆర్నెల్లలో కావాలి. కాబట్టి ప్రతివాడు కష్టపడి శ్రద్ధగా పనిచేయ్యాల. అందుకనే ఎక్కడా లేనిది నేను రూపాయి అయిదణాలకు కూలి పెంచుతున్నాను. నాకు నచ్చకపోతే మాత్రం జాలితల్చకుండా పనిలోంచి తీసేస్తాను. మీ ఇష్టం. ఇప్పుడు ఒక్కొక్కరే పేర్లు చెప్పండి" అంటూ పుస్తకం తెరిచాడు ధర్మయ్య.

పట్టలేని సంతోషంతో కూలీల్లో చప్పట్లు ఈలలు రేగినై. ధర్మయ్య మీసం సందుగుండా చిరునవ్వు వొలికాడు. సద్దుమణిగింది. కూలీలు ఒక్కొక్కరే పేరు నమోదుచేయించుకుంటున్నారు. ధర్మయ్య చిట్టాలో.

### శస్త్రచికిత్స

డాక్టర్: (రోగితో) నీ కేసు పరిశీలించాను ఒకవేళ నీకు శస్త్రచికిత్స అవసరమని నాకు తోచే పక్షంలో ఫీజు చెల్లించడానికి నీ దగ్గర డబ్బుందా?

రోగి: ఒకవేళ నాదగ్గర డబ్బులేదని చెబితే శస్త్రచికిత్స అవసరమని భావిస్తారా?

"రేయ్! నువ్వేంపన్జేస్తావురా! ఊపిరి లేనోడివి!" ధర్మయ్యా గదమాయింపుతో అదిరిపడ్డాడు. ఏంచెప్పాలో తోచక అయోమయంగా రంగయ్యన్నవైపు చూచాడు.

"ఆకికేంటి దొరా! నిన్నా, ఇయాల తిండిలేక ఇట్లున్నాడుగాని-ఉక్కుమడిసిగాదూ' ఒకసారి తమరే సూసారుగందా! 'రాయుడమ్మ' సెరువుకాడఎంతఉశారుగా సేలేదు" రంగయన్నమాటలకు తలపరికించాడు ధర్మయ్యా.

"సరే చూద్దాం. తిండిలేకపోతే ఎంటి పెన్జేస్తావ్‌రా! పన్జెయ్యటానికన్నాతినాల్రా ఎర్రినాయాలా.... ఆ! ఇప్పుడు మీరంతా ఒక్కసారి మేడంతాచూసి ఇళ్ళకు వెళ్లి రేపుపొద్దుకాడరండి" ధర్మయ్యా వెళ్ళిపోయాడు.

కూలీలు కోలాహలంగా మేడంతా కలయదిరుగుతున్నారు మెడపైఅంతస్తుకు కాళ్ళను ఈడ్చాడు తనూ.

"సరే నువ్విక్కడే వుండరా అబ్బి. నీకోపికలేదు గందా! ఎల్లేప్పుడు సెబుతాను" మరీ బాధపెట్టటంఇష్టంలేక నలుగురితో కలిసాడు రంగయ్యన్న.

నిముషనిముషానికి నీరసం నరాల్లో అల్లుకుబోతున్నది. నిలవలేక గోడనానుకొని కూర్చున్నాడు. మోకాళ్ళమధ్య తలకాయి ఇరికించి కళ్లుమూసుకున్నాడు. వెంటతెచ్చుకున్నా బాగుండేది. ఇక్కడే తినేసేవాడిని మళ్ళీ అంతదూరంనడవాలిగావాల్ను. ఈలోగా అక్కాస్తా ఎవడూ కాజెయ్యడుగదా!ఎవడిక్కనిపిస్తుందిలే-? అబ్బ పిల్లెంత సేపటికి రారేరాబాబు రేపు

## చప్పట్లు మంచ్చుట్టః !

పత్రాలు అద్దెకిచ్చి
సంపాదన రాబట్టుకునే
మహానుభావులున్న ఈ 'కాలం'
ఆఫీసుల్లో శెలవులకై ఇంటివరకున్న
ఏ ముసలమ్మనో చంపి (చావకుంటానే
టెలిగ్రాముల్లో చంపి)
శెలవుపొంది-చాంద్రాయణం సాగిస్తున్న
వాని బుద్ధిబలంలో 'గేలం'
నేస్తం కాస్త రికార్డుచేయి
అతి రహస్యమనుకుంటే దాన్ని దాయి!
షష్టిపూర్తి జరుపుకున్న
మహానాయకునికి
పదహారేళ్ళపడుచుపై తీరని 'కాంక్ష'
మనసూ మనసూ కలుపుకుని
దాంపత్య సుఖం కోరుకున్న 'జంట'కు
సంఘం యిచ్చే కానుక 'ఆంక్ష'
(కుదరదని)

కాలక్షేపానికైనా
పసికందుని పొందలేక పోయామే అని
వాపోయే దంపతుల 'దీనావస్థ'
ఇద్దరాడపిల్లలుండి-ఇంకో మగపిల్లాడు!
కావాలని
ఒకప్రక్క-కోరుకుంటూ-వేరొకప్రక్క
కుటుంబనియంత్రణ అమలుచేయా
లనుకుంటూ
సందిగ్ధంలో కొట్టుకుంటున్న
'గృహస్థు'....
నేస్తం కాస్త
పరిస్థితులు పరికించు
—కొప్పర్తి రామారావు

జానో కాగూడదు పెద్ద ఇంజనీర్లలే పరీక్ష జేస్తున్నారు.

"ఎల్లాంరారా అబ్బీ" రంగయ్యన్న రెక్క బట్టుకొని లేవదీసాడు.

"అన్నా! నేను నడవలేను. చెట్టు తొర్రలో గిన్నె పట్రమ్మా పుణ్యముంటుంది." అతనివేడికోలుకి రంగయ్యన్న కరగిపోయాడు. సరేనంటూ బయల్దేరి పోయిన రంగయ్యన్న మసగ్గా కనిపించాడు. వెల్లికిలాపడుకొనినాలుగువైపులా చూశాడు. మేడ ఒక వైపు పడిపోయి. మొండిగోడలు మిగిలైన్న. ఈ భాగంలో సాలెగూళ్ళు తుట్టెలు. ఉన్నట్టుండి ఎగిరే గబ్బిలాలు చెవులు చిల్లులుబడేట్లు అరిచే గిలకొ్కళ్ళు. ఇప్పుడిప్పుడేతలలెత్తుతున్న పిచ్చమొక్కలు వీటన్నిటిమధ్య తను. ఇది ఆర్నెల్లలో 'చక్రభవనం' కావాల. పిచ్చెక్కి పారిపోయిన కొడుకు చచ్చిపోయాట్ట. అతనిపేరుమటుకుశాశ్వతంగా ఈ భవనంలో నిలుపుతారట. మనిషికి పేరుకు సంబంధ మేమిటో! పుట్టిన ప్రతి వస్తువూ నశించిపోతుంది ఈపేరుకు నాశంవు వుండదా! వారివారితాహతునిబట్టి ఆపేర్లు. సంవత్సరాలు మొదలు యుగాల వరకు నిలుస్తున్నై. కంటికి కనిపిస్తున్న ఈ మిథ్యాబింబాలని పేరుద్వారా అమరత్వం ప్రసాదిస్తానంటాడు పోయిం తర్వాత 'పేరు' అవ్యక్తికి ఎలాగూ ఉపయోగపడదు.

'రంగయ్యన్న ఇంకా రావటంలేదు' ఆత్రపడ్డాడు లడ్డూలు. పులిహోర. పసందైన కూరలు ఇవే పాప ప్రసాదించిన అమృతం-తిని అమరుడివి కమ్మంటుంది. నిజమే ఆ చలువ చేతి అమృతాన్నం తినాలి. తననిరుత్సాహమునిరాశ నశించి- ఒక మనిషిగా బ్రతకాలి తన పేరు కెలాగు ప్రాణం పోస్తున్నాడు తండ్రి.

'రంగయ్యన్న' వస్తున్నాడేమోనని తలెత్తి చూశాడు. గబగబా నడచి వస్తున్నాడు రంగయ్యన్న.

కళ్లు తిరుగుతున్నై. ప్రపంచమంతా తిరుగుతున్నట్లు తాను పడుకొనివున్న మేడ కదులుతున్నట్లు అనుమానం. ఇదిభూకంప మేమోకాదోగాని ఈ పాడు భవనం మాత్రం కదుల్తున్నది. నేలను అదిమి ఆధారం కోసం వెదకబోయాడు.

గేటువరకు వచ్చిన 'రంగయ్యన్న' ఆగిపోయాడు ఎదురుగా, ఆర్భాటంగా కూలిపోతున్న భవనాన్ని చూసి నీరుగారి పోయాడు. చేతిలోంచిజారిపడ్డ గిన్నెలో భక్ష్యాలు. తాజా భోజనం చెల్లా చెదురైంది.

★

---

**ఫోన్ కాల్**

సుందరం: డాక్టరుగారూ! త్వరగా రండి. మా అబ్బాయి రేటర్ బ్లేడు మింగేశాడు.

డాక్టరు: వస్తున్నా కాని మీరు ఏం చేశారు?

సుందరం: నేను ఎలక్ట్రిక్ రేజరుతో గడ్డం గీసుకొన్నాను.

---